తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | నిజామాబాద్-కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
08 సెప్టెంబర్ 2025
పేజీలు : 8
Follow :



# రేబిస్‌తో జాగ్రత్త



**ముస్తాబాద్ సెప్టెంబర్ 7(జనంసాక్షి):**

ఈ 6 లక్షణాలు కనిపిస్తే.. నిర్లక్ష్యం చేయవద్దు

రేబిస్ ఒక ప్రమాదకరమైన వైరస్ వ్యాధి. ఇది నరాల వ్యవస్థపై దాడి చేస్తుంది. ఒకసారి లక్షణాలు కనిపిస్తే దాదాపు ప్రాణాంతకం. కుక్కలు, గబ్బిలాలు లేదా ఇతర జంతువులు కరవడం లేదా గోకడం ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తుంది.కొన్ని వారాల నుంచి నెలల వరకు ఈ వైరస్ శరీరంలో నిద్రాణంగా ఉంటుంది. అందుకే రేబిస్ లక్షణాలను ముందుగానే గుర్తించడం చాలా ముఖ్యం. రేబిస్ వ్యాధిని సూచించే 6 ప్రారంభ లక్షణాలు ఇక్కడ ఉన్నాయి.కాటు వేసిన చోట దురద, నొప్పి: రేబిస్ మొదటి లక్షణాలలోఇది ఒకటి. కాటు లేదా గీతలు పడిన ప్రదేశంలో తిమ్మిరి, సూదులతో గుచ్చినట్లు అనిపించడం, నొప్పిగా ఉండటం లాంటివి ఉంటాయి. ఈ లక్షణాన్ని చాలామంది నిర్లక్ష్యం చేస్తారు.

**జ్వరం, ఫ్లూ లాంటి లక్షణాలు:**

ప్రారంభంలో రేబిస్ జ్వరం,అలసట, తలనొప్పి, ఒళ్లు నొప్పులు లాంటి ఫ్లూ లక్షణాలను పోలి ఉంటుంది. అందుకే చాలామంది వీటిని మామూలు ఫ్లూ అని భావిస్తారు. జంతువు కాటు తర్వాత ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

**అధికంగా లాలాజలం , మింగడంలో ఇబ్బందులు:**

వైరస్.నరాల వ్యవస్థలో వ్యాపించడం వల్ల మింగడం కష్టంగా మారుతుంది. దీనివల్ల నోటిలో అధికంగా లాలాజలం ఊరుతుంది. నీళ్లు తాగడానికి ప్రయత్నించినప్పుడు గొంతులోని కండరాలు పక్షవాతానికి గురై, ఊపిరాడనట్లు అవుతుంది.

**హైడ్రోఫోబియా (నీటి భయం): నీటిని చూసినా, దాని** గురించి ఆలోచించినా భయపడటం రేబిస్ ప్రధాన లక్షణం. ఇది గొంతు కండరాలలో వచ్చే నొప్పి, పక్షవాతం వల్ల జరుగుతుంది.

**గందరగోళం, ఆందోళన:**

వైరస్ మెదడులోకి చేరినప్పుడు, గందరగోళం, చిరాకు, ఆందోళన లాంటి లక్షణాలు కనిపిస్తాయి. కొన్ని సందర్భాలలో హింసాత్మకంగా ప్రవర్తిస్తారు. ఈ మానసిక మార్పులను చాలామంది మానసిక సమస్యలు అని అనుకుంటారు.కండరాల నొప్పులు, పక్షవాతం: చివరి దశలో కండరాలనొప్పులు, ముఖ్యంగా మెడ, వెనుక భాగంలో నొప్పులు ఉంటాయి. వ్యాధి ముదిరినప్పుడు కాటు వేసినచోటు నుండిపక్షవాతంప్రారంభమవుతుంది. చికిత్స లేకపోతే అది ప్రాణాంతకం.వెంటనే చికిత్స అవసరంరేబిస్ ఒక ప్రాణాంతక వ్యాధి. అయితే లక్షణాలు కనిపించడానికి ముందు చికిత్స తీసుకుంటే దానిని వంద శాతం నివారించవచ్చు. ఒక జంతువు కాటు లేదా గీతలు పడినప్పుడు వెంటనే గాయాన్ని శుభ్రం చేసి, వైద్య నిపుణుడిని సంప్రదించాలి. సరైన సమయంలో వ్యాక్సిన్ తీసుకుంటే పూర్తి రక్షణ లభిస్తుంది.



## అందరి కృషి వల్ల గణపతి నవరాత్రుల నిమజ్జనం బ్రహ్మాండంగా జరిగాయి

### మిలాద్ ఉన్ నబీ వేడుకలు విజయవంతం చేద్దాం

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 07 (జనంసాక్షి):**

గణపతి నవరాత్రి ఉత్సవాల నిమజ్జన కార్యక్రమాలు బ్రహ్మాండంగా జరిగాయని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆర్అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాఖడే,లక్ష్మి కిరణ్, సంభంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చూసుకున్నారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలు సుఖ, సంతోషాలతో ఉండే విధంగా పరిపాలన ఉంటుందని నరేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం జరిగే మిలాద్ ఉన్ నబీ వేడుకలు విజయవంతం చేయాలని అధికారులను నరేందర్ రెడ్డి కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సమద్ నవాబ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దన్న సింగ్, దండి రవీందర్, బొబ్బిలి విక్టర్, అస్థాపురం రమేష్, కుర్ర పోచయ్య, మాసుం ఖాన్, మహమ్మద్ భారీ, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీణవంకలో గంటల తరబడి నిల్చున్నా

# దొరకని యూరియా..

### నిరాశతో వెనుదిరిగిన రైతన్నలు



వార్తా లోపలి పేజీలో

# పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా జిల్లా స్థాయి చేతివ్రాత పోటీలు

## కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన జిల్లా పాలనాధికారి






**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 07 (జనంసాక్షి):**

కరీంనగర్ జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి ఆధ్వర్యంలో స్థానిక నగరం లోని పారమిత విద్యాసంస్థల సహకారంతో కరీంనగర్ జిల్లా స్థాయి చేతివ్రాత పోటీలను ప్రభుత్వ పాఠశాల, కళాశాలల విద్యార్థులకు, ప్రభుత్వ అధికారులకు, ఉపాధ్యాయులకు స్థానిక నగరం లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా నిర్వహించిన ఈ పోటీలలో దాదాపు 500 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు హాజరయ్యారు. చేతివ్రాతకు దాని పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకురావడానికి, కలెక్టర్ , జిల్లా మేజిస్ట్రేట్, పమేలా సత్పతి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు (6 నుండి 10 తరగతులు) , ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు , ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ ఉపాధ్యాయుల కోసం చేతివ్రాత పోటీలను నిర్వహించడం జరిగిందని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాద రావు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, కళాశాల విద్యార్థులు , ప్రభుత్వ అధికారులు మూడు విభాగాలలో గెలుపొందిన వారికి విభాగాల వారిగా నగదు బహుమతులు ఇవ్వడం జరుగుతుంది. జిల్లాస్థాయి అవార్డుల ప్రదానోత్సవం ఈ నెల 15 సోమవారం రోజున కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జరగనుంది. ఈ పోటీలలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి , ఆడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డి.ఇ.ఓ. చైతన్యా జైనీ, పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాద రావు, కార్యక్రమ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, ఎగ్జాం కోఆర్డినేటర్ అభినవ్ దిడ్డి, చేతివ్రాత నిపుణులు దిడ్డి.సతీష్ , వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, కోఆర్డినేటర్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల జిల్లా స్థాయి ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్



**వీణవంక సెప్టెంబర్ 7 (జనం సాక్షి)** వీణవంక కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పద్మా నగర్ పారమిత పాఠశాల లో ఆదివారం రోజున నిర్వహించిన జిల్లాస్థాయి ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ కాంపిటీషన్లో వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎన్.వివేక్,డి.రజిని,జె.శ్రీ నిత్య,కే.సింధుజ,డి.వైశాలి పాల్గొన్నారు. ఈ పోటీలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ కొల్ల రాజిరెడ్డి,లైబ్రేరియన్, అధ్యాపకులు బోధనేతర సిబ్బంది విద్యార్థులకు అభినందించారు.

## సొంతింటి కల అభిప్రాయ స్వీకరణ వాల్‌పోస్టర్ విడుదల చేసిన సీఐటీయు



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 07 (జనంసాక్షి) :** సొంతింటి కల అభిప్రాయ స్వీకరణ వాల్‌పోస్టర్‌ను ఆర్జీ–2 డివిజన్ బ్రాంచి కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్ ఆవిష్కరించి మాట్లాడారు. ఆదివారం ఆర్జీ–2 ఏరియాలోని ఓసిపి–3 కృషి భవన్ నందు, సిహెచ్ పి నందు సొంత ఇల్లు కావాలా? కొత్త క్వార్టర్స్ కావాలా? అనే విషయం కొరకై సింగరేణి కార్మికులతో ఈనెల 11, 12 తేదీన బ్యాలెట్ ఓటింగ్ ద్వారా సింగరేణి వ్యాప్తంగా అభిప్రాయ సేకరణ తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత రెండు నెలల క్రితం సింగరేణి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ 450 కోట్లతో 1003 క్వార్టర్స్ కట్టడానికి నిర్ణయించినట్టుగా పత్రిక ప్రకటన ద్వారా వచ్చిన సమాచారాన్ని బట్టి గత నాలుగు సంవత్సరాలుగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సింగరేణి కార్మికులకు సొంత ఇల్లు సహకారానికి కృషి చేస్తుందని, సిఐటియు గత నాలుగు సంవత్సరాల నుండి చేసిన సర్వేలో భాగంగా ప్రభుత్వానికి సింగరేణి సంస్థకు ఎటువంటి ఖర్చు లేకుండా కార్మికునికి సొంత ఇల్లు ఎలా కట్టివ్వాలనే విషయంపై పూర్తి అవగాహన ఉందని కాబట్టి కోట్లు వీక్షించి క్వార్టర్స్ కట్టించే బదులు సొంత ఇంటి నిర్మాణానికై యజమాన్యం, ప్రభుత్వం పూనుకోవాలన్నారు. ఇట్టి విషయంపై సింగరేణి కార్మికుల అభిప్రాయం తెలియజేయడం కొరకు బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు వినేష్, ఉల్లి మొగిలి, సంపత్, సోమారపు వెంకన్న, నర్ర సాంబరావ్, లక్ష్మీరాజం, రాజేందర్, సంతోష్, మహేందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పోషకాహారం పై అవగాహన




మంథని, (జనంసాక్షి) : లయన్స్ క్లబ్ 320%G% జిల్లా గవర్నర్ లయన్ సింహరాజు కోదండరాం ఆదేశాల మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో ప్రకృతి వైద్య నిపుణురాలు, లయన్స్ క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్ గారు లయన్స్ క్లబ్ సభ్యులతో కలిసి సెంటినరీ కాలనీ మార్కెట్ చౌరస్తా నందు పోస్టర్ ద్వారా పోషకాహారం గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.అనంతరం డాక్టర్ శరణ్య యాదవ్ మాట్లాడుతూ పోషకాహారం అంటే కేవలం తిండితో కడుపు నింపుకోవడం కాదు. శరీరానికి కావలసిన విటమిన్లు, మినరల్స్, ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, కొవ్వులు సమపాళ్లలో ఉన్న ఆహారమే నిజమైన పోషకాహారం.ఇప్పటి తరుణంలో జంక్ ఫుడ్ అలవాట్లు పెరుగుతున్నాయి. దాంతో రక్తహీనత, డయాబెటిస్, ఊబకాయం, గుండె జబ్బులు ఎక్కువవుతున్నాయి. వీటిని నివారించడానికి మనం పండ్లు, కూరగాయలు, పాలు, మిల్లెట్స్, పప్పులు తినే అలవాటు చేసుకోవాలి. ఆహారం సరైనది అయితే మందులు అవసరం ఉండవు అన్న మాట మనం గుర్తుంచుకోవాలి.ఆరోగ్యకరమైన ఆహారం మన భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ మొల్మురి శ్రీనివాస్,డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ కళాధర్ రెడ్డి మరియు సభ్యులు అసం తిరుపతి, ఒర్రే మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితులకు మేలు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 7 (జనంసాక్షి)** మిడ్ మానేర్ ప్రాజెక్ట్ లో సర్వం కోల్పోయిన నిర్వాసితులకు మేలు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని ఫంక్షన్ హాల్ లో మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్వాసితులు 1550 మందికి ప్రత్యేక ప్యాకేజి కింద ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను ఆదివారం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీదర్ బాబు,పొన్నం ప్రభాకర్ ఇతర మంత్రులు ఈ ప్రాంత అభివృద్ధికి మద్దతుగా నిలుస్తున్నారన్నారు. రూ.240 కోట్లతో ముంపు గ్రామాల ప్రజలకు 4696 ఇల్లు మంజూరు చేశామన్నారు. ప్రత్యేక ప్యాకెజి కింద ముంపు గ్రామాల నిర్వాసితులకు ఇళ్ళు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తున్నామని, అందరికి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు.18 సంవత్సరాల వయసు దాటిన వారి సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. సమస్యల పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు.మిడ్ మానేరు ప్రాజెక్ట్ నిర్మాణములో నిర్వాసితులైన 9 గ్రామాలలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా 1,550 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశామని, ఒక్కో ఇంటికి రూ ఐదు లక్షల చొప్పున లబ్ధి చేకూరనున్నదన్నారు.గత మే మాసములో దాదాపు 389, ప్రత్యేక కోటా కింద 950, ప్రస్తుతం 1550 తో కలిపి 2889 ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని విప్ తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఇది నిరంతర ప్రక్రియనే స్పష్టం చేశారు. అర్హులు ఎవరు ఆందోళన చెందవద్దని, అధికారులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు నాలుగు విడతల్లో రూ 5 లక్షల సాయం నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో జమ అవుతుందన్నారు.నిర్వాసితుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సింగిల్ విండో రేగులపాటి కృష్ణ దేవరాయలు,హౌసింగ్ శాఖ పీడీ శంకర్,మండల ప్రత్యేక అధికారి,జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, వేములవాడ తహసీల్దార్ విజయ్ , ఎంపీడీఓ రాజీవ్ మల్హోత్ర, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలకు ఆహ్వానం

### ఈ నెల 10న అన్ని విద్యాసంస్థల్లో పోటీలు

### 8వ తరగతి నుంచి డిగ్రీ స్థాయి విద్యార్థుల వరకు



యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 07 (జనంసాక్షి) :శ్రీసత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 10న అన్ని విద్యాసంస్థల్లో 'తెలంగాణ రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలు –2025' లను నిర్వహిస్తున్నట్లు శ్రీ సత్యసాయి సేవా సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పి.వెంకటస్వామి, 8వ కాలనీ శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ నూక రమేష్‌లు తెలిపారు. ఉచిత ప్రవేశంతో నిర్వహిస్తున్న ఈ పోటీలకు 8, 9, 10వ తరగతి పాఠశాల స్థాయి విద్యార్థులకు "కృతజ్ఞత – పరిపూర్ణ జీవనమునకు మార్గం" అనే అంశం ఉంటుందని, అలాగే ఇంటర్, డిగ్రీ స్థాయి విద్యార్థులకు "వర్తమానంలో మన నడవడి, మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది.." అనే అంశంపై పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 10న ఉదయం 11 నుండి, 11.45 నిమిషాల వరకు పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేసిన మొదటి ముగ్గురు విజేతలకు ప్రశంసా పత్రాలతోపాటు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి వచ్చిన వారికి స్వర్ణ పతకంతో సత్కరించనున్నట్లు వెల్లడించారు. అయితే విద్యార్థి వ్యాసరచనలో కేవలం ఒక్కసారి మాత్రమే పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. మొదటి మూడు ఉత్తమ పత్రములు ఆ పై స్థాయికి పంపబడతాయని, పోటీలలోని అన్ని అంశములలో తుది నిర్ణయం నిర్వాహకులదేనని చేశారు. ఈ పోటీలు నిర్వహించే విద్యాసంస్థలు...8వ కాలనీలోని శ్రీ సత్యసాయి సేవా సమితి పరిధిలోని 19 విద్యాసంస్థల్లో వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు నూక రమేష్ తెలిపారు. వీటిలో మంథని జేఎన్టీయూ కాలేజీ, గుండారం జూనియర్ కాలేజీ, దరియపూర్ మోడల్ స్కూల్, కాలేజీ, 8వ కాలనీలోని సింగరేణి స్కూల్, స్పందన స్కూల్, కృష్ణవేణి స్కూల్, శాంతినికేతన్ స్కూల్, కేకే నగర్ లోని ప్రభుత్వ పాఠశాల, నర్సింగాపూర్‌లోని జెడ్పీహెచ్ఎస్ స్కూల్, ఎలకలపల్లి లోని జెడ్పీహెచ్ఎస్ స్కూల్, రొంపికుంట, జెడ్పీహెచ్ఎస్ స్కూల్, కమాన్పూర్‌లోని జెడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో, కల్వచర్లలోని జెడ్పీహెచ్ఎస్ స్కూల్, రత్నాపూర్‌లోని ఎంపీయూపీఎస్ స్కూల్, నాగేపల్లిలోని జెడ్పీహెచ్ఎస్ స్కూల్, బేగంపేటలోని జెడ్పీహెచ్ఎస్ స్కూల్, సెంటినరీ కాలనీలోని ప్రగతి స్కూల్, కృష్ణవేణి స్కూల్, వాణి స్కూల్‌లో పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## ప్రధాన మంత్రి మోడీ చిత్ర పటానికి బీజేపీ నాయకుల పాలాభిషేకం

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో కమాన్ పూర్ బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోయడ సతీష్ ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... జిఎస్టి విధానాన్ని తెచ్చిన భారత ప్రధాని నరేంద్ర మోడీని కొనియాడారు. ఇంతకు ముందు దేశంలో టాక్స్ విధానం అస్తవ్యస్తంగా ఆగమ్య గోచరంగా ఉన్నందున దాన్ని సక్రమంగా నడపడానికి జిఎస్టి విధానాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. జీఎస్టీ విధానం కూడా ఇప్పుడు నాలుగు స్లాబ్ రెండు స్లాబులుగా జీఎస్టీ శాతాన్ని తగ్గించి మధ్యతరగతి పేదలకు లబ్ధి చేకూరే విధంగా తగ్గించడం జరిగిందన్నారు. దీనివల్ల పేద మధ్యతరగతి వాళ్లకు లాభం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము , బిజెపి సీనియర్ నాయకులు మట్ట శంకర్, జంగపల్లి అజయ్, మల్లారపు అరుణ్ కుమార్, పంత కాని విశ్వతేజ, కొమ్ము తుండ్ల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



## కొత్త రేషన్ కార్డ్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ

**పిట్లం సెప్టెంబర్ 07 (జనం సాక్షి)** పిట్లం మండలంలోని ధర్మారం గ్రామంలో కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేసినట్లు రేషన్ డీలర్ గురునాథ్ తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుండి రేషన్ కార్డు లేక ఎన్నో ఇబ్బందులు పడుతూ ఎన్నో కష్టాలు భరించాము అని అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ చేయడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు

# చరిత్రలో నిలిచిపోయే కళాకారుడు నాస్తిక్ వెంకన్న

## ఘనంగా కళాకారుడు నాస్తిక్ వెంకన్న వర్ధంతి వేడుకలు



మంథని, (జనంసాక్షి) : మానవ వికాస కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు నాస్తిక్ వెంకన్న అలియాస్ సుంకరి వెంకటస్వామికి 5వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద మానవ వికాస వేదిక ఆధ్వర్యంలో ఆదివారం వర్ధంతి సభను నిర్వహించారు. సభా ప్రాంగరంలో గల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మొదట పూలమాల కార్యక్రమం సమర్పించే ఆ తదుపరి వర్ధంతి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్ధంతి సభ వద్ద ఏర్పాటు చేసిన నాస్తిక్ వెంకన్న చిత్రపటానికి వారి కుటుంబ సభ్యులతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కళాకారులు, కార్మిక సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు, వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. నాస్తిక్ వెంకన్న మానవ వికాస కళా మండలి ఏర్పాటు చేసి మూఢన మ్మకాల నిర్మల కోసం, సామాజిక రాజకీయ చైతన్యం పెంపొందించడం కోసం, తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో స్వరాష్ట్ర సాధన ప్రాముఖ్యతను తెలియజేసే పాటలను ఆలపిస్తూ ప్రజలను చైతన్యం చేసేందుకు ఎంతగానో కృషి చేశాడని వక్తలు పేర్కొన్నారు. ప్రజల మదిలో నిలిచిపోయిన అలాంటి ఓ గొప్ప కళాకారుడిని మరిచిపోకుండా మానవ వికాస వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వర్ధంతి వేడుక నిర్వహించడం అభినందనీయమన్నారు. చరిత్రలో నిలిచిపోయే మహోన్నత కళాకారుడు నాస్తిక్ వెంకన్నని నాయకులు ఉద్ఘాటించారు. అనంతరం కళాకారులు నాస్తిక్ వెంకన్న ప్రజల్లో చైతన్య నింపడానికి ఆటపాటలతో తాను పోషించిన పాత్రను, అతని జీవిత నేపథ్యాన్ని తెలియజేసే పాటలను కళాకారులు ఆలపించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, ఏఎంసీ చైర్మన్ వైనాల రాజులతో పాటు మానవ వికాస వేదిక నాయకులు, కళాకారులుపాల్గొన్నారు.

# తెలంగాణ గురుకులాల పేరెంట్స్ నూతన కమిటీ ఎన్నిక



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 7 (జనం సాక్షి)**తెలంగాణ గురుకులాల పేరెంట్స్ నూతన కమిటిని టీజీపీఏ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొగడమిది సాయిలు ఆధ్వర్యంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు టీజీపీఏ నూతన అధ్యక్షులు కొత్తపల్లి సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా గౌరవ అద్యక్షులుగా దుబ్బాక శంకర్, జిల్లా అధ్యక్షులుగా కొత్తపల్లి సుధాకర్ (టెక్రియాల్), జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుర్రపు మహేష్ (మర్కల్), ఉపాధ్యక్షులుగా బేగరి సాయిలు (బండ రెంజల్), కే. సాయికుమార్ (సంగెం), టీ. గోపాల్ (గుండె కల్లూర్), ఎరోళ్ళ ప్రేమ్ కుమార్ (చిన్న దడ్గి), కే. రాజు (పాల్వంచ), సుంకరి రాజు(టేక్రియాల్), ఉమ్మడి జిల్లాల మీడియా ప్రతినిధిగా కాదేపురం గంగన్న (బరంగ్ ఏడ్గి), కార్యవర్గ సభ్యులుగా ఎలుపుల బాలయ్య(చిట్యాల), ఎం. రాజు (ఎల్లారెడ్డి), సీహెచ్. గణేష్ (పాల్వంచ), కే. రమేష్ (కామారెడ్డి), లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని అయన తెలియజేశారు. అదేవిదంగా కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా గురుకులాల్లో జరుగుతున్న అన్యాయం, విద్యార్థుల అసౌకర్యం, విద్య తదితర అంశాలపై పోరాటం చేస్తామని అయన తెలియజేశారు.

# చేపూర్ ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభం

## ఎంపీకి ధన్యవాదాలు తెలిపిన షాహిద్



**ఆర్మూర్, సెప్టెంబర్ 7 (జనంసాక్షి):**ఆర్మూర్ మండలంలోని చేపూర్ గ్రామంలో ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణ పనులు బిఆర్ఎస్ నాయకులు షాహిద్,మర్కజ్ కమిటీ సభ్యులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రహరి గోడ నిర్మాణానికి రూ .5 లక్షలు నిధులు మంజూరు చేయించినందుకు ఎంపీ కేఆర్ సురేష్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మైనారిటీల అభివృద్ధికి అన్నివేళలా కృషి చేస్తున్న ఎంపీకి రుణపడి ఉంటామన్నారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా అభివృద్ధి పనులకు ఎంపీ నిధులు కేటాయించారన్నారు.ఈ కార్యక్రమంలో మర్కజ్ అధ్యక్షులు ముజాహిద్ ఖాన్,నజీబ్ ఖాన్,అజీమ్ మంజూరు ఖాలెద్ అలీ ఫహద్ అక్తర్ అజర్ అమీర్ అబ్బు ఇర్షాద్ రిజవాన్ పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం



**పిట్లం సెప్టెంబర్ 07 (జనం సాక్షి)** ఉపా ధ్యాయ దినోత్సవం సందర్భంగా డిస్ట్రిక్ట్ 320 %D% ఆధ్వ ర్యంలో ఆదివారం రోజున జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యా యులకు సన్మాన కార్యక్రమం రవీంద్ర భారతిలో ఏర్పాటు చేయడం జరిగింది. పిట్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు రూప్ సింగ్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కలెక్టర్ లక్ష్మీనారాయణ హాజరై ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలో ఉందన్నారు ఉన్నత శిఖరాలకు చేరుకునేలా వారి ని ప్రోత్సహించాలని అలాగే వారి బంగారు భవిష్యత్తు కు బాట వెయ్యాలని కోరారు. పిల్లలకు మంచి భవిష్యత్తు కల్పించడంలో స్కూల్ కీలక పాత్ర పోషిస్తున్నాయి అని పేర్కొ న్నారు. ఉత్తమ ఉపాధ్యాయునిగా రూప్ సింగ్ ఎంపిక కావడం పట్ల దేవి సింగ్ సంతోషం వ్యక్తం చేశారు

# కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**గాంధారి, సెప్టెంబర్7 (జనం సాక్షి)** గాంధారి మండల కేంద్రానికి చెందిన మిత్రుడు పత్తి వెంకట్ నాలుగు రోజుల క్రితం మృతి చెందడంతో వారి కుటుంబానికి 1996-97 చెందిన మిత్రులు 25వేల నగదును వారి కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. వృత్తిపట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవ్, మున్నూరు కాపు మండల అధ్యక్షులు ఆకుల బాల్ కిషన్, మాజీ కో ఆప్షన్ మెంబర్ ముస్తాబాద్, నీల రవి, రాజు, రమేష్, కృష్ణ గౌడ్, శివ, శివకుమార్, విష్ణువర్ధన్, రాజేందర్, ప్రకాష్ ,దేవి సింగ్, బలవంతరావు,రమేష్, శీను, మిత్రులు తదితరులున్నారు

# హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలోగణేష్ శోభయాత్ర ఘనంగా నిర్వహించారు

## వెళ్లిరా గణపయ్య,,,,,మళ్ళీరా గణపయ్య,

**గంభీరావుపేట సెప్టెంబర్ 07 (జనం సాక్షి) :**తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న వినాయకుని శోభయాత్ర కన్నుల పండుగగా సాగింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోనిగంభీరావుపేట మండలంలోని , గుల్మచెరువు, మరియు ఆలుమగలు చెరువు గణపయ్యను సాంప్రదాయ బద్ధంగా నిమజ్జనం కార్యక్రమాలు కొనసాగాయి. గంభీరావుపేట మండల కేంద్రంలో వాడవాడలా వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో యూత్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను లక్షల్లో ఖర్చుచేసి కొనుగోలు చేసుకొని తెచ్చి మండపాలు చూడ ముచ్చటగా రంగురంగుల విద్యుత్ దీపాలతో పూలతో ఏర్పాటు చేశారు. 9 రోజులపాటు ఉదయం సాయంకాలం స్థానిక పూజారులు రాచర్ల పార్థసారథి శర్మరాజు మంతులుచేత ప్రత్యేక పూజలు చేయించారు. మండపాల వద్ద కుంకుమ పూజలు అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, రఘుకుల తిలకరారా,,, అనే కోలాటపాటలతో పెద్ద ఎత్తున ఎన్నడులేని విదంగా కళాకారులతోకోలాట ప్రదర్శనలు మండపాల వద్ద నిర్వాహకులు ఇప్పించారు. లడ్డు వేలం పాటలు పెద్ద ఎత్తున నిర్వహించారు, తొమ్మిదిరోజులపాటు పూజలు అందు కున్న వినాయక శోభయాత్రను గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం సాయంత్రం నుండే ప్రారంభమై ఆదివారం వరకు సాగింది ,



గంభీరావుపేటమండల కేంద్రంలోని,గులుమచెరువు, ఆలుమగలు చెరువు ప్రాంతంలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. వెళ్లిరా గణపయ్య..... మళ్ళీరా గణపయ్య....., అంటూ భక్తులు నిమజ్జనం చేస్తూ గణపయ్యను వేడుకున్నారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, పార్టీలకు చెందిన నాయకులు, హిందూ ఐక్యవేదిక సంఘాలు ప్రజా ప్రతినిధులు మండల అధికారులు నవరాత్రుల సందర్భంగా వివిధ మండపాలను సందర్శించి వినాయకులను దర్శించుకుని అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొమ్మిది రోజులపాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై అనిల్ కుమార్ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతం గా నిర్వహించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి



**మంథని, (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా వైఫల్యం చెందిందని, ఆ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాల్సిన బాధ్యత బీఆర్ఎస్ పార్టీ శ్రేణులపై ఉందని మండల పార్టీ కన్వీనర్ తాడికొండ శంకర్ అన్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని పేరపల్లి గ్రామంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. పల్లె సీమలే దేశానికి పట్టుకొమ్మలని నాటి పెద్దలు ఎందరో చెప్పారన్నారు. అలాంటి పల్లె సీమల ప్రగతిపై ఎన్నికల నిర్వహణ చేయకుండా నిధులు రాకుండా ప్రతిబంధకంగా మారాయని దీనికి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. రాష్ట్ర హైకోర్టు సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆదేశాలను బేకాతరు చేస్తున్నట్లే అనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించక పోవడంతో గ్రామ పంచాయతీలకు వచ్చే కేంద్ర ప్రభుత్వ ప్రణాళిక సంఘం నిధులు నిలిచిపోయాయన్నారు. దీంతో గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి నోచుకోకుండా ఇబ్బందికర పరిస్థితి ఏర్పడిందన్నారు. గ్రామపంచాయతీలో కనీసం వీధిలైట్లు ఏర్పాటు చేసేందుకు కూడా డబ్బులు లేని పరిస్థితి నెలకొందని ఇలాంటి దుర్భర పరిస్థితికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా గ్రామీణ ప్రాంత ప్రజల సంక్షేమ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్, బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు మేకల సంపత్ యాదవ్, కొట్టె భూమయ్య, కొండ వెంకటేష్, పోల్దాసరి సాయికుమార్, రాచకొండ చంద్రమౌళి, పెరపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ కన్వీనర్ ఆకుల కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాచకొండ రవి, పెండ్లి నారాయణ, ఎరుకల నంబయ్య, పల్లె నారాయణ, కొయ్యడ కుమార్, తోడేటి రాజీరు, బోగే తిరుపతి, తోడేటి రాజేశం, ఆకుల రాంచందర్, గుమ్మడి శంకర్, జంజర్ల రాజయ్య, ఎరుకల లక్ష్మణ్, ఆకుల రమేష్, తోట రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టిని అడ్డుకున్న రైతులు



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 07(జనంసాక్షి) :** మండలం లోని గట్టేపల్లి శివారు నుండి ఆదివారం సెలవు రోజున ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ దారులు దాదాపు 70 ట్రాక్టర్ల తో జెసిబి ద్వారా అక్రమ మట్టి తరలిస్తుండగా చుట్టుపక్కల పొలాల రైతులు రహదారి ధ్వంసం అవుతుందని అడ్డుకున్నారు. రహదారి చెడిపోవడంతో మట్టి పోయాలని రైతులు ట్రాక్టర్లను అడ్డుకోవడంతో అక్రమ దారులు వారితో వాగ్వివాదానికి దిగి, మేము మట్టి పోయం ఏం చేసుకుంటారు చేసుకో అంటూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడడంతో రైతులు తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడు తూ దాదాపు 70 ట్రాక్టర్లతో ఉదయం నుండి అక్రమంగా మట్టి రవాణా చేయడంతో రహదారి మొత్తం ధ్వంసం ఐ నడవడానికి కూడా వీలు లేకుండా మేము పంట పొలాలకు వెళ్లాలంటే వెహికల్ మీద కూడా వెళ్లే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం కావడంతో అక్రమ మట్టి రవాణాకు ఆక్రమణదారులు ఇష్టారాజ్యంగా మట్టిని తరలిస్తున్నారు. సంబంధిత జిల్లా అధికారులు మండల అధికారులు స్పందించి వెంటనే అక్రమ మట్టిని నిలుపుదల చేయాలని చుట్టుపక్కల పొలాల రైతులు వేడుకుంటున్నారు

## .కుల సంఘ భవనాలు ఆత్మగౌరవ ప్రతీకలు



**వేములవాడ (జనంసాక్షి):**కుల సంఘ భవనాలు ఆత్మగౌరవ ప్రతీకలు అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ప్రభుత్వ విప్ పత్రిక ప్రకటన విడుదల చేశారు. కుల సంఘ భవనలు పలు సమస్యల పరిష్కారానికి వేదికలుగా నిలుస్తాయని తెలిపారు. ఆరు మాసాల క్రితం వేములవాడ పట్టణ పరిధిలో 43 కుల సంఘాలకు 1 కోటి 26 లక్షలు ఇచ్చామని మళ్ళీ ఇప్పుడు 1 కోటి 32 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని రెండు విడుతులగా 2 కోట్ల 58 నిధులు మంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు.కుల సంఘ భవనాలు నిర్మించుకోవడం వలన ఫంక్షన్లు ,కమ్యూనిటి సమావేశలకు ఉపయోగ పడుతుందన్నారు.రానున్న రోజుల్లో వేములవాడ నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని అన్నారు.

## చంద్రగ్రహణం సందర్భంగా రాజన్న ఆలయం మూసివేత



**వేములవాడ (జనంసాక్షి):**సంపూర్ణ చంద్రగ్రహణం ప్రభావం కారణంగా తెలంగాణ రాష్ట్రం లోని ప్రముఖ శైవక్షేత్రం, దక్షిణ కాశీగా పేరుపొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం ఆదివారం మూసి వేశారు. గ్రహణం ప్రారంభానికి ముందు స్వామివారికి ప్రత్యేక పూజలు, శుద్ధి కర్మలు నిర్వహించిన ఆలయ అర్చకులు, శాస్త్రోక్త విధానాల ప్రకారం ఆలయ ద్వారాలను మూసివేశారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి రమాదేవి తెలిపిన ప్రకారం సోమవారం ఉదయం 7 గంటలకు సంప్రోక్షణ అనంతరం స్వామివారి దర్శనాలు యాధావిధిగా ప్రారంభమవుతాయి. చంద్రగ్రహణం హిందూ సనాతన సాంప్రదాయంలో పవిత్ర క్షేత్రాలలో ప్రత్యేక పూజా విధానాలు, శుద్ధి కర్మలు నిర్వహించాల్సి ఉంటుందని, పండితులు ఈ సమయంలో ఇంట్లోనే భజనలు, సత్సంగం, మంత్రపఠనం చేయాలని భక్తులకు సూచిస్తున్నారు.

## 13న స్విమ్మింగ్‌పూల్ ఎంపిక పోటీలు

**గోదావరిఖని, జనంసాక్షి:**తెలంగాణ రాష్ట్ర ట్రైతలాన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13న హైదరాబాద్ రాజీవ్‌గాంధీ ఇంటర్‌నేషనల్ స్విమ్మింగ్‌పూల్ నిర్వహించనున్నారని పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రటరీ ఆరెపల్లి శ్రీనివాస్ (ట్రైసన్ శ్రీను) తెలిపారు.అంబర్‌పేట్‌లో సబ్ జూనియర్స్, జూనియర్స్ విభాగాలలో రాష్ట్రస్థాయి సెలక్షన్ పోటీలు నిర్వహించనున్నారు.సబ్ జూనియర్స్ 13 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల వరకు, జూనియర్స్ 16 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల వరకు పోటీలలో పాల్గొనే అవకాశం ఉందనాన్నరు.సబ్ జూనియర్స్ 350 మీటర్స్ స్విమ్మింగ్, 3 కిలోమీటర్స్ రన్నింగ్ చేయాల్సి ఉంటుందన్నారు.అదే విధంగా జూనియర్స్ విభాగం వారు 750 మీటర్స్ స్విమ్మింగ్, 5 కిలోమీటర్లు రన్నింగ్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయి పోటీలలో సెలక్షన్ అయిన క్రీడాకారులు అక్టోబర్ నెలలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్‌లో 10వ తేదీ నుండి 13వ తేదీ వరకు జరుగబోవు జాతీయస్థాయి పోటీలలో పాల్గొనాల్సి ఉంటుంది.ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఈ నెల 10వ తేదీలోగా పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రటరీ ఆరెపల్లి శ్రీనివాస్ (ట్రైసన్ శ్రీను) 9491104610 నెంబర్‌లో సంప్రదించి 500 రూపాయలు ఎంట్రీ ఫీజు కట్టి పేర్లు నమోదు చేసుకోవాలని ట్రైసన్ శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు.

# కాలం చెల్లిన బస్సులతో అవస్థలు పడుతున్న డ్రైవర్లు

- మోరయిస్తున్న బస్సులు గమ్యం చేరేదేలా అంటున్న ప్రయాణికులు
- ఆ రూట్లో నిత్యం వేలాదిమంది ప్రయాణం



**పెద్దపల్లి,సెప్టెంబర్ 07(జనంసాక్షి) :** పెద్దపల్లి నుండి కమాన్ పూర్ వయా 8 ఇంక్లైన్ కాలనీ ,గోదావరిఖని నడుస్తున్న జి.ఎస్ ఆర్టిసి (జన్ ఆర్మ్ మెట్రో బస్సులు) గత పది సంవత్సరాల నుండి నిత్యం వేలాది మంది ప్రయాణికులను గమ్యం చేరుస్తున్నాయి. అయితే ఆ బస్సులు కాలం చల్లడంతో ఏదో ఒకచోట ఆగిపోతున్నాయి. డ్రైవర్లు చాలా ఇబ్బందికి గురి అవుతు న్నారు. సరైన సమయంలో చేరలేకపోతున్నారు. సరైన సమయంలో ప్రయాణికులు చేరకపోవడంలో ఇబ్బందికి గురవుతున్నట్లు పలువురు ప్రయాణికులు లిజనం సాక్షిలిజిల్లా ప్రతినిధితో తెలిపారు. గత (బిఆర్ఎస్) ప్రభుత్వం లో జి ఎస్ ఆర్ టి సి చైర్మన్ గా ఉన్న సోమారపు సత్యనారాయణ చొరవతో అప్పటి రవణా శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి చేతుల మీదుగా (12) బస్సులను ప్రారంభించారు. అప్పటినుండి 8 ఇంక్లైన్ కాలనీ, జూలపల్లి, కమాన్పూర్, తదితర గ్రామాల ప్రయాణికులను నిత్యం వేల పదిమందిని గమ్యం చేర్చడంలో చాలా ఉపయోగపడ్డాయి కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ఆ బస్సులు చెడిపోయి , గేర్ బాక్స్, క్లచ్ సెట్టింగ్, బ్రేక్ లైనర్లతో వివిధ కారణాలతో నిత్యం ఏదో ఒకచోట ఆ బస్సులు నిలిచిపోవడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నట్లు పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన అనంతరం లిమహాలక్ష్మి'పథకం ప్రవేశ పెట్టిన అనంతరం ప్రయాణికుల రద్దీ పెరగడంతో దానికి తోడు కాలం చెల్లిన బస్సులు నిలిచిపోవడంతో అటు కండక్టర్లకు, ఇటు డ్రైవర్లు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నట్లు తెలిసింది. ఈ సమస్యకు వెంటనే స్పందించి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, జిల్లా ఐటీ శాఖ మంత్రి , రామగుండం ఎమ్మెల్యే, పెద్దపల్లి ఎమ్మెల్యే స్పందించి నిత్యం వేలాదిమంది ప్రయాణం చేసే ఈ రూట్లో మరో 10 నూతన బస్సులు ఏర్పాటుచేసి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చేయాలని పలువురు ప్రయాణికులు విజ్ఞప్తి చేశారు.

## చంద్రగ్రహణం నేపథ్యంలో ఆలయాల మూసివేత



**మంథని, (జనంసాక్షి) :** చంద్రగ్రహణం నేపథ్యంలో కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ స్వయంభు క్షేత్రమైన ఆదివరాహ స్వామి ఆలయాన్ని అర్చకులు ఆదివారం ఉదయం 11 గంటల 30 నిమిషాలకు మూసివేశారు. అలాగే కమాన్ పూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో గల ఆలయాలను సైతం మూసి వేయడం జరిగింది. సోమవారం నుండి యధావిధిగా శ్రీ ఆదివరాహ స్వామి వారికి సేవలు నిర్వహించడం జరుగుతుందని భక్తులు గమనించగలరని ఆలయ ఈవో కాంత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## మంత్రి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**కథలాపూర్,సెప్టెంబర్ 7( జనం సాక్షి )**జగిత్యాల జిల్లా ఉమ్మడి కరీం నగర్ జిల్లాలో కథలాపూర్ మండలం నుంచి సంజీవరెడ్డి అంబటి రవి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఈరోజు మంత్రి అడ్లూరు లక్ష్మణ్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి చిన్నమైల్, కలెక్టర్ శ్రీ సత్యప్రసాద్, ఏ డి ఎల్. కలెక్టర్ శ్రీమతి లత, డీఈవో శ్రీ రాము చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా సన్మానం జరిగింది. మండలంలోని పలువురు ఉపాధ్యాయ బృందం కార్యక్రమంలో పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులని అభినందించడం జరిగింది

## ప్రశాంతంగా ముగిసిన గణపతి నిమజ్జనం



**ఆర్మూర్ సెప్టెంబర్ 7 ( జనంసాక్షి)** :ఆర్మూరు పట్టణంలో గణపతి నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాప్రశా ంతంగా జరిపి, ప్రజల మన్ననలు పొందిన ఆర్మూర్ కాంగ్రెస్ నియో జకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి,ఏసిపి వెంకటేశ్వర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజు,ఆర్మూర్ ఎమ్మార్వో సత్యనారాయణ ,సీఐ సత్యనారాయణ గౌడ్ లకు బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు దోండి రమణ ఓ ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పెద్దలు,యువత ఎంతో భక్తి శ్రద్ధలతో నిమజ్జనం నిర్వహించినందుకు,ఎటువంటి శబ్ద కాలుష్యం లేకుండా (డిజే) నిర్వహించడం శుభ పరిణామం అన్నారు .గణపతి నిమజ్జనంలో మున్సిపాలిటీ, రెవెన్యూ, పోలీస్ క్రింది స్థాయి సిబ్బంది సేవలు అమోఘమని కొనియాడారు.

## సబాస్తలిని పరిశీలించిన మంత్రులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 7 (జనం సాక్షి)**కామారెడ్డి లో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన కామారెడ్డి లో ఈనెల 15న జరిగే బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభ స్థల పరిశీలన చేసినమంత్రులు సీతక్క,కొండా సురేఖ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,వాకిటి శ్రీహరి,పొన్నం ప్రభాకర్ ఎంపీ సురేష్ షెట్కర్ ,ఎమ్మెల్యేలు , డీసీసీ అధ్యక్షులు ,ఇతర ముఖ్య నేతలతో కలిసి పాల్గొన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ.

## తిరుమల కాలనీ కార్యవర్గం ఎన్నిక అధ్యక్షుడిగా దేగాం శ్రీకాంత్ గౌడ్



**ఆర్మూర్,సెప్టెంబర్ 7 ( జనంసాక్షి):** ఆర్మూర్ పట్టణంలోని తిరుమల కాలనీలో నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. తిరుమల కాలనీ అధ్యక్షులుగా దేగాం శ్రీకాంత్ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా అంబాల శ్యాం రావు,ఉపాధ్యక్షులుగా రవీందర్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా జగన్,రాంచందర్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని చెప్పారు.

## నిమజ్జనానికి వెళ్తున్న సమయంలో పటాకులు పేలి తీవ్ర గాయాలు

**మల్లాపూర్, సెప్టెంబర్ 07( జనం సాక్షి)**మండల ముత్యంపేట గ్రామంలో తుంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో వినాయకుని నిమజ్జనం కోసం తీసుకెళ్తున్న సమయంలో చిట్యాల అరవింద్ అనే యువకుడి కంట్లోకి ఒక టపాకాయ దూసుకెళ్లి తీవ్ర గాయాలయ్యాయి. బాణసంచా పేల్చుతున్నప్పుడు ఒకటి పేలకపోవడంతో దాన్ని పరిశీలించడానికి దగ్గరికి వెళ్లాడు. ఈ క్రమంలో టపాకాయ పేలి అందులోని నిప్పురవ్వ నేరుగా అతని కంట్లోకి దూసుకుపోవడంతో కుప్పకూలిపోయాడు. వెంటనే అతడిని మెట్ పల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం నిజామాబాదుకు తరలించారు డాక్టర్. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# శ్రీ సత్యసాయి రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలకు ఆహ్వానం

### ఈ నెల 10న అన్ని విద్యాసంస్థల్లో పోటీలు
### 8వ తరగతి నుంచి డిగ్రీ స్థాయి విద్యార్థుల వరకు



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 07 (జనంసాక్షి)** :శ్రీసత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 10న అన్ని విద్యాసంస్థల్లో 'తెలంగాణ రాష్ట్రస్థాయి వ్యాస రచన పోటీలు -2025' లను నిర్వహిస్తున్నట్లు శ్రీ సత్యసాయి సేవా సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పి.వెంకటస్వామి, 8వ కాలనీ శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ నూక రమేష్‌లు తెలిపారు. ఉచిత ప్రవేశంతో నిర్వహిస్తున్న ఈ పోటీలకు 8, 9, 10వ తరగతి పాఠశాల స్థాయి విద్యార్థులకు "కృతజ్ఞత - పరిపూర్ణ జీవనమునకు మార్గం" అనే అంశం ఉంటుందని, అలాగే ఇంటర్, డిగ్రీ స్థాయి విద్యార్థులకు "వర్తమానంలో మన నడవడి, మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది.." అనే అంశంపై పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 10న ఉదయం 11 నుండి, 11.45 నిమిషాల వరకు పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేసిన మొదటి ముగ్గురు విజేతలకు ప్రశంసా పత్రాలతోపాటు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి వచ్చిన వారికి స్వర్ణ పతకంతో సత్కరించనున్నట్లు వెల్లడించారు. అయితే విద్యార్థి వ్యాసరచనలో కేవలం ఒక్కసారి మాత్రమే పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. మొదటి మూడు ఉత్తమ పత్రములు ఆ పై స్థాయికి పంపబడతాయని, పోటీలలోని అన్ని అంశములలో తుది నిర్ణయం నిర్వాహకులదేనని చేశారు. ఈ పోటీలు నిర్వహించే విద్యాసంస్థలు...8వ కాలనీలోని శ్రీ సత్యసాయి సేవా సమితి పరిధిలోని 19 విద్యాసంస్థల్లో వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు నూక రమేష్ తెలిపారు. వీటిలో మంథని జేఎన్టీయూ కాలేజీ, గుండారం జూనియర్ కాలేజీ, దరియపూర్ మోడల్ స్కూల్, కాలేజీ, 8వ కాలనీలోని సింగరేణి స్కూల్, స్పందన స్కూల్, కృష్ణవేణి స్కూల్, శాంతినికేతన్ స్కూల్, కేకే నగర్ లోని ప్రభుత్వ పాఠశాల, నర్సింగాపూర్‌లోని జెడ్పీహెచ్ఎస్ స్కూల్, ఎలకలపల్లి లోని జెడ్పీహెచ్ఎస్ స్కూల్, రొంపికుంట, జెడ్పీహెచ్ఎస్ స్కూల్, కమాన్పూర్‌లోని జెడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో, కల్వచర్లలోని జెడ్పీహెచ్ఎస్ స్కూల్, రత్నాపూర్‌లోని ఎంపీయూపీఎస్ స్కూల్, నాగేపల్లిలోని జెడ్పీహెచ్ఎస్ స్కూల్, బేగంపేటలోని జెడ్పీహెచ్ఎస్ స్కూల్, సెంటినరీ కాలనీలోని ప్రగతి స్కూల్, కృష్ణవేణి స్కూల్, వాణి స్కూల్‌లో పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

# ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణను గాలికి వదిలేశారు




- వైద్యం కోసం వచ్చే రోగుల ప్రాణాలతో చెలగాటం
- వైద్యుల హాజరు అస్పత్రిలో..ఉండేది హైద్రాబాద్‌లోనా
- ఎమ్మెల్యే వైద్యుల హాజరుపై విజిలెన్స్ విచారణ జరిపించండి
- ఆసుపత్రికి నూతన సూపరింటెండెంట్‌ను నియమించండి
- ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్

**గోదావరిఖని, జనంసాక్షి** :రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖనిలో ఉన్న అతి పెద్ద ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహణను వైద్యాధికారులు గాలికి వదిలేశారని, వివిధ రకాల వ్యాధులతో ఆసుపత్రి కి వచ్చే పేషేంట్లకు అందించే వైద్యం కూడా నిర్లక్ష్యంగా అందిస్తూ వారి ప్రాణాలతో ఇక్కడి వైద్యులు చెలగాటమాడుతున్నారని, ఇంత జరుగుతున్న స్థానిక ఎమ్మెల్యే ఆసుపత్రిలో జరుగుతున్న పరిణామాలను పట్టించుకోకుండా అధికారం ఉందనే అహంకారంతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం, ప్రజా పాలన అంటే ఇదేనేమో అని ప్రజలు అనుకుంటున్నారని, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత ప్రజలు, వివిధ రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు అనేక పోరాటాల ఫలితంగా అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం గత ఇరవై సంవత్సరాల క్రితం వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేశారని, ఇట్టి ఆసుపత్రి కి వైద్యం కోసం ఇక్కడి వారు కాకుండా మంథని, చెన్నూరు, మంచిర్యాల, తదితర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు రావడం వల్ల ఆసుపత్రి స్థాయి సరిపోవడం లేదని, పూర్తి స్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని స్థానిక రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు దీని పరిధి పెంచాలని పోరాటాలు,ఉద్యమాలు చేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం వంద పడకల ఆసుపత్రి స్థాయి నుంచి 350 పడకల స్థాయి కి పెంచి కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి వివిధ రకాల వ్యాధులకు మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో సింగరేణి యాజమాన్యం 520 కోట్లతో మెడికల్ కాలేజీ నిర్మాణం చేపట్టారని ఆయన పేర్కొన్నారు. మెడికల్ కాలేజీ నిర్మాణం అనంతరం, దానికి అనుబంధంగా వంద పడకల ఆసుపత్రి 350 పడకలుగా మార్చి ఇంకా కొన్ని వైద్య విభాగాల ఏర్పాటు కోసం బిల్డింగ్ల నిర్మాణం జరుగుతోందని, కొన్ని నిర్మాణాలు పూర్తి చేశారని, ఇంకా కొన్ని నిర్మాణాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇంత పెద్ద ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహణను వైద్యాధికారులు సరిగా నిర్వహించకుండా హైదరాబాద్ లో ఉంటూ ఇక్కడ హాజరుపడుతూ నిర్వహనను గాలికి వదిలేశారని ఆయన ఆరోపించారు. ఆసుపత్రి కి వైద్యం కోసం వచ్చే రోగులకు సరైన సేవలు అందించే పరిస్థితి లేదని, ఇక్కడ పని చేసే వారు హైదరాబాద్ లో ఉండడం వల్ల రోగులకు సరైన వైద్య సేవలు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఇంత పెద్ద ప్రభుత్వ ఆసుపత్రి లో ఇంత జరుగుతున్నా స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోకుండా అధికారం ఉందనే అహంకారంతో ఆసుపత్రి నిర్వహణను గాలికి వదిలేశారనిముఖ్యంగా సూపరిండెంట్‌కి ప్రిన్సిపాల్‌కే వత్తాసు పలకడాన్ని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ స్పందించి ఆసుపత్రి నిర్వహణను మెరుగుపరచడానికి తగు చర్యలు తీసుకోవాలని, మెడికల్ సూపరింటెండెంట్‌ను నియమించాలని, హైదరాబాద్‌లో ఉంటూ ఇక్కడ విధులు నిర్వహించే డాక్టర్‌లను తొలగించాలని, అస్పత్రిలో లేని వైద్యులు హాజరు వేసుకోవడం పట్ల దానిపై విజిలెన్స్ విచారణ చేపించాలని స్థానిక ఎమ్మెల్యేను డిమాండ్ చేసారు.అదేవిధంగా స్థానికంగా ఉండే వారిని మాత్రమే వైద్యులను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడితే ఆందోళన తప్పవని దినేష్ హెచ్చరించారు.

# ప్రధాని మోదీ గారి చిత్రపటానికి పాలాభిషేకం



**చొప్పదండి, సెప్టెంబర్ 7( జనం సాక్షి)**:నరేంద్ర మోదీ ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేస్తూ, పేద, రైతు, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి మండల శాఖ అధ్యక్షుడు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో చొప్పదండి మండలంలోని ఆర్నకొండ గ్రామంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు . ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తీసుకుని ముందుకెళ్తోందన్నారు. తాజాగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతీ పేద, మధ్యతరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతుందని తెలిపారు. దినసరి అవసరాల వస్తువులు, గృహ వినియోగ వస్తువులపై ధరలు తగ్గడం వల్ల జీవన వ్యయం గణనీయంగా తగ్గనుందని, పండుగల సమయంలో పేద కుటుంబాలకు ఇది నిజమైన బహుమతి అన్నారు. దసరా బతుకమ్మ పండుగకు ముందే పేదలకు మోదీ గిఫ్ట్ ఇచ్చారని , పండుగలో పేద కుటుంబాలు కూడా సంతోషంగా కొనుగోలు చేయగలిగేలా జీఎస్టీ పన్నుల భారాన్ని తగ్గించడం హర్షనీయమన్నారు. నీతి గల, నిజాయితీ గల మోదీ ప్రభుత్వంలో సామాన్య ప్రజలపై పన్నుల భారం భారీగా తగ్గిందని, వినియోగదారులకు ఉపశమనం కలిగించేలా నిర్ణయాలు తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి బిజెపి మండల శాఖ పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య, బిజెపి మాజీ మండలధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య, బైరగోని గిట్టు గౌడ్, ఊ కంటి నరసింహారెడ్డి, రామగిరి శ్రీనివాస్, పెద్ది వీరేశం, ఎడ్ల సురేష్, దామెర మధుసూదన్ రెడ్డి, జక్కుల అంజయ్య, సాదుల రమేష్ ,కుక్కల అంజయ్య, దయ్యాల శేఖర్, దామెర హరినాథ్ రెడ్డి, గంటల రామచంద్ర రెడ్డి, గంగారెడ్డి, గుంట ఐలయ్య, మడ్డి చొప్పదండి సురేష్, తమ్ముడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# వరద నష్టాన్ని వెంటనే చెల్లించాలి

### రౌండ్ టేబుల్ సమావేశంలో వామపక్షాల డిమాండ్



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 07 (జనం సాక్షి)** :సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. దీనికి వివిధ వామపక్ష పార్టీల నాయకులు, మరియు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని. .ఇటీవల ఉమ్మడి జిల్లాలో వచ్చిన అకాల వర్షాలు మరియు వరదల కారణంగా రైతులు సాధారణ ప్రజలు తీవ్ర నష్టానికి గురయ్యారని వాపోయారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మరియు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ ఇటీవల నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో అయినా కామారెడ్డి లో మాత్రం గత 100 సంవత్సరాల నుంచి ఎప్పుడు పడనంత వర్షపాతం 48 డిగ్రీలకు పైగా కురిసిందని దాని మూలంగా ఆ ప్రాంతంలో అనేక చెరువులు కట్టలు తెగి నీరు ఉప్పొంగిందని. కానీ నిజామాబాద్ జిల్లాలో మాత్రం అంత భారీ వర్షం లేకున్నా నిజాంసాగర్ నుండి 2 లక్షల 50 వేల క్యూసెక్కుల వరకు వరద నీరు వదలడంతో పాటు, మంజీరా కు పెద్ద ఎత్తున వరదరావడంతో దాని ప్రభావంతో గోదావరి కూడా వరద పెరిగి వాటి పరివాహక ప్రాంతంలో వేలాది ఎకరాల రైతుల పంట నీటిలో మునిగి నష్టం జరిగింది. అదే విధంగా మంది రైతుల విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. దీంతోపాటు దీంతోపాటు సిరికొండ ,ధర్పల్లి ,వేల్పూర్ , భీమ్గల్ మండలాల పరిధిలో చెరువులు, వాగులు బట్టలు తెగటంతో పాటు పంట పొలాల్లో ఇసుకమేటలు పేరుకుపోయాయి . వరద నీటితో ఇండ్లలోకి బురద మట్టి పేరుకుపోయి నిత్యవసర సరుకులు అన్ని పాడైపోయాయి . జిల్లాలో 50 వేల ఎకరాలకు పైగా పంట నష్టం జరగడంతో పాటు ఆర్థిక నష్టం జరిగింది. అందువల్ల కేంద్ర ప్రభుత్వం ఉత్తర తెలంగాణలో సంభవించిన ఈ వరదల నష్టానికి జాతీయ విపత్తుగా ప్రకటించి పదివేల కోట్ల రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించాలని అందుకు ఈ జిల్లా నుండి ఎంపికైన పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ మరియు జిల్లా నుంచి ఎన్నికైన బిజెపి శాసనసభ్యులు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక శాసనసభ్యులు ప్రతిపక్షాలను కలుపుకొని కేంద్రంపై పోరాటం చేయాలని సూచించారు. అదేవిధంగా అదేవిధంగా పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి కేంద్రం 25 వేలు రాష్ట్ర ప్రభుత్వం 25 వేల చొప్పున చెల్లించాలని. ఇళ్లల్లో బురద పేరుకుపోయిన ప్రతి కుటుంబానికి 25 వేల రూపాయల ఆర్థిక సహకారం అందించాలని దెబ్బతిన్న ఇండ్లకు 50 వేల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం, ఐదు లక్షలు కేంద్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలను చెల్లించి ఇంటి నిర్మాణం చేపట్టాలని.. నిరుపేదలైన ప్రతి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహకారం ఇవ్వాలని చెడిపోయిన రోడ్లను, వెంటనే పునరుద్ధరిం చాలని, వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రవ ంలో ఎం సిపిఐయు జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, సిపిఐ జిల్లా నాయకులు రఘురామ్, సిపిఐ జిల్లా నాయకులు కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్రా ములు, సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, రైతు సిఐటియు జిల్లాసంఘం జిల్లా కార్యదర్శి వెంకటేష్, ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత, ఎస్.ఎస్. ఐ జిల్లా కార్యదర్శి విఘ్నేశ్, తదితరులు పాల్గొన్నారు.

## వీణవంకలో గంటల తరబడి నిల్చున్నా దొరకని యూరియా..

**వీణవంక సెప్టెంబర్ 7(జనంసాక్షి)**

వీణవంక యూరియావచ్చిందన్న సమాచారంతో పలు గ్రామాల రైతులు వీణవంక మండల కేంద్రానికి చేరుకున్నారు.శ్రీలక్ష్మి ఫర్టిలైజర్ షాప్‌ల ఎదుట వివిధ గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలోవచ్చి ఉదయం నుంచే యూరియా కొరకు బారులు తీర నిల్చున్నా దొరకని యూరియా ఏమి చేయలేక వెనుదిరిగిన రైతన్నలు మరోవైపు పంటలకు అవసరమయ్యే యూరియా కోసం రైతులకుతిప్పలు తప్పడం లేదు.రైతులు తెల్లవారుజాము నుంచే కొనుగోలు కేంద్రాల వద్ద క్యూలో నిల్చున్నా సరిపడా బస్తాలు దొరకడం లేదు. కొందరు అన్నదాతలు యూరియా దొరకక పోవడంతో నిరాశతో వెనుతిరిగి వారి గ్రామాలకు వెళు_న్నారు.రైతులు మాట్లాడుతూ.. ఫర్టిలైజర్ షాప్ యజమానులు యూరియా బస్తాలు అందరికి కాకుండా కొంతమంది రైతులకే తనకు నచ్చిన వారికి పదుల సంఖ్యలో యూరియా బస్తాలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు.యూరియా సరఫరా సరిగా లేకపోవడంతోపంటలపై ప్రభావం పడుతున్నదని ,ప్రభుత్వాలు తక్షణం యూరియాబస్తాలు అందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని రైతులు హెచ్చరించారు.ప్రభుత్వం తక్షణం రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని మండల రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు పనిభద్రత కల్పించాలి..

### 6న జిల్లా కలెక్టరేట్స్ వద్ద ఆందోళనలకు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర సదస్సు పిలుపు

**గోదావరిఖని, జనంసాక్షి:**హైదరాబాద్ మహానగరం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఐఎఫ్‌టియు రాష్ట్ర సదస్సు విజయవంతమైందని..ఈ సదస్సులో ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ ప్రారంభోపన్యాసం చేయగా.. ముఖ్యవక్తగా ఐఎఫ్‌టీయూ జాతీయ నాయకుడు, కర్ణాటకలో ప్రముఖ న్యాయవాది బాలన్ మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వరంగ పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు, ఔట్సోర్సింగ్ కార్మికులకు పనిభద్రత అపాయింట్మెంట్ నుండి రిటైర్డ్ అయ్యే వరకు కూడా పనిభద్రత లేదని, పర్మనెంట్ కార్మికులు పొందేచట్టబద్ధ హక్కులు సౌకర్యాలు లేవని, వాటికోసం దేశవ్యాప్తంగా దశాబ్దాల తరబడి సమరశీలమైన పోరాటాలు కొనసాగుతున్నాయని,నాలుగు లేబర్ చట్టాలను తీసుకొచ్చి కార్మికులను పెట్టుబడిదారులకు కట్టుబానిసలుగా చేస్తున్నారన్నారు. ఈ సదస్సుకు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ అధ్యక్షత వహించగా ఐఎఫ్‌టీయు జాతీయ ప్రధాన కార్యదర్శి, టీ.శ్రీనివాస్,జాతీయ నాయకులు ప్రతాప్ (ఒడిస్సా), భారతి జాతీయ నాయకురాలు ఆంధ్రప్రదేశ్, ఐఎఫ్‌టీయు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, రాష్ట్రంలోని ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ వివిధ రంగాల్లో ఐఎఫ్టియు అనుబంధ సంఘాలుగా పనిచేస్తున్న నాయకులు ఏ.వెంకన్న (సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి),బ్రహ్మం వర్కింగ్ ప్రెసిడెంట్, వై.గీత, జి.నాగయ్య అధ్యక్ష కార్యదర్శులు (కేజీబీవీ), దాసు, శివబాబు అధ్యక్ష కార్యదర్శులు (గ్రామపంచాయతీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్), పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు ప్రసంగించారు.రాష్ట్రం నలుమూలల నుండి వివిధ రంగాల అనుబంధ సంఘాల కార్మికులు 600మందికిపైగా పాల్గొన్నారు

## దీపిక హాస్పిటల్ గుర్తింపు రద్దు చెయ్యాలి

### కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్

**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 07 (జనంసాక్షి):**



కరీంనగర్ కేంద్రంలో ఉన్నటువంటి దీపిక హాస్పిటల్ చికిత్స కోసం జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఓ యువతి అనారోగ్యంతో దీపిక ఆసుపత్రిలో చికిత్స కోసం జాయిన్ అయ్యింది. సరైన చికిత్సను అందించాల్సిన వైద్యుల నిర్లక్ష్యం కారణంగా అర్ధరాత్రి సమయంలో ఆసుపత్రిలో పనిచేసే కాంపౌండర్ యువతికి మత్తుమందు ఇచ్చి అత్యాచారానికి చేసినట్లు మీడియా లో వార్తలు రావడం జరిగింది. చికిత్స కోసం వచ్చిన యువతి అఘాయిత్యానికి గురికావడంతో దీపిక హాస్పిటల్ యాజమాన్యం పేషెంట్ల పట్ల ఎంతా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో అర్థం అవుతుంది. ఈ సంఘటన కు పాల్పడిన వ్యక్తి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదే విధంగా దీపిక హాస్పిటల్ గుర్తింపును రద్దు చేసి నిర్లక్ష్యంగా వ్యవహరించిన హాస్పిటల్ యాజమాన్యం పైన చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని కుల సంఘాల ఐక్యవేదిక గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# నీటి కోసం రోడ్డుపై ఖాళీ బిందెలతో ధర్నా..

### అధికారులు పట్టించుకోవడం లేదు: మొగులయ్య

**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 07 (జనంసాక్షి):**

పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామ బోయవాడ కాలనీలో సుమారు గత నెల రోజుల నుంచి నీళ్లు రావడం లేదని కాలనీ వాసులు ఆదివారం ఉదయం ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహించారు. మిషన్ భగీరథ నీళ్ల కలెక్షన్ ఇచ్చిన నుంచి కొన్ని గృహాలకు నేటి వరకు మొత్తానికే నీళ్లు రాలేదని తెలిపారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సింగిల్ ఫేస్ మోటారు ద్వారా నీటి సరఫరా చేసేవారని, సుమారు గత 30 రోజులుగా ఆ నీళ్లు కూడా రావడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూలీ పనులు మానుకొని మరి వేరే గల్లీల నుంచి నీళ్లు తెచ్చుకోవడం జరుగుతుందని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి మంచి నీటి సరఫరా చేయాలని కోరారు. లేనియెడల ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు.



**అధికారులు పట్టించుకోవడం లేదు: మొగులయ్య...**



బోయవాడలో గత 35 రోజులుగా నీళ్లు రావడం లేదు. గ్రామపంచాయతీ సెక్రటరీ, ఎంపీడీవో, సబ్ కలెక్టర్, కలెక్టర్ కి ఫోన్ చేసి సమస్య తెలిపిన పట్టించుకోవడం లేదు. మిషన్ భగీరథ నీళ్లు ఇప్పటి వరకు చుక్క కూడా రాలేవు.

**పనికి వెళ్లాలా... నీళ్లు మోయాలా..: హన్మండ్లు...**



నెలరోజుల నుంచి నీళ్లు రాకపోవడంతో ఆడవాళ్లు కూలీ పనులు మానుకొని నీళ్లు మోస్తున్నారు. కూలీ పనికి పోవాలా..? నీళ్లు మోయాలా...?. అధికారులు పట్టించుకోవడం లేదు. నీళ్లు రాకుంటే ప్రజావాణికి వెళ్తాం..

**నూతన పైప్ లైన్ వేయిస్తాం: పంచాయతీ కార్యదర్శి ప్రదీప్**



నీటి సమస్య వాస్తవమే. సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాం. ప్రస్తుతానికి ఆదివారం నుంచి వేరే సింగల్ ఫేస్ మోటారు ద్వారా నీటిని అందిస్తున్నాం. గ్రామ పంచాయతీ సింగిల్ ఫేస్ మోటార్ నుంచి కాలనీ వరకు గల సుమారు 400 మీటర్ల పైపులైన్ లో సమస్య ఉంది. తొందరగా నూతన పైపులైన్ వేయిస్తా.

## అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

### సామాజిక సేవలో ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలి

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**మేడిపల్లి,సెప్టెంబర్ 7(జనంసాక్షి):**



మండల కేంద్రం లో జరిగిన వివిధ కార్యక్రమంలో అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. ఆదివారం మేడిపల్లి మండలంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పర్యటించారు.. ఈ సందర్భంగా మేడిపల్లి మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి దేవస్థానంలో హైమస్ లైట్స్ ను ప్రారంభించి,పనుల జాతరలో భాగంగా గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో ఈత చెట్లు నాటే కార్యక్రమంలో పాల్గొని ఈత చెట్లను నాటారు.. అనంతరం కట్లకుంట గ్రామంలో శ్రీపతి శ్రీనివాస్ వారి తండ్రి శ్రీపాతి గంగారాజం జ్ఞాపకార్థం గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రధాన గేటు,కామన్ విద్యార్థులకు ప్రొజెక్టర్, స్మార్ట్ టీవీ,సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేయగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై వాటిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు..జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులగా ఎంపిక అయిన ఉపాధ్యాయులను సన్మానించారు..ప్రభుత్వం పేదలకు అనేక కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ అనేక ప్రాంతాల్లో గ్రామ పెద్దలు సహకారలతో గ్రామాల్లో ఉన్నవారు ముందుకు రావడం అభినందనీయం అన్నారు.. విద్యార్థి జీవితం ఎంతో ఉన్నతమైనదని ఈ రోజులు మళ్లీ జీవితంలో రావని తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా చక్కగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు..మేడిపల్లి మండల అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజాగౌడ్, సర్వాయి పాపన్న జిల్లా ఉపాధ్యక్షులు బొంగోని మల్లేష్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్ లో 60 మంది జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు ప్రదానం



**మేడిపల్లి,సెప్టెంబర్ 7(జనంసాక్షి ):**

జగిత్యాల జిల్లాలోని 4074మంది ఉపాధ్యాయులకు గాను 60 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారాలు ప్రధానం చేశారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జిల్లా సమీకృత కార్యాలయంలోని ఆడిటోరియంలో ఆదివారం జిల్లాకలెక్టర్ సత్యప్రసాద్ అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్యఅతిథిగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి డా.సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.రోజు రోజుకూ, మారుతున్న కాలానికనుగుణంగా ఉపాధ్యాయులు కూడా సాంకేతిక, నైపుణ్యతతో విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి చేస్తారని వివరించారు. రాష్ట్రంలో జిల్లాను విద్యారంగంలో ఉన్నత స్థానంలో నిలిపేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, క్రమశిక్షణతో విద్యార్థులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులను ప్రభుత్వం గుర్తిస్తుందన్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైనధర్మపురి ప్రాంతానికి చెందిన గొల్లపల్లి గణేష్ ను సన్మానించారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ1962 లో ఉపాధ్యాయ దినోత్సవ ప్రారంభించారు.బకలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూడా సర్వేపల్లి అంకితభావం, విలువలు, నైపుణ్యతను ఉపాధ్యాయులు స్ఫూర్తిగా తీసుకోవాలి-జాతీయ, రాష్ట్రస్థాయి అవార్డులకు ఎంపికవ్వాలి అని కలెక్టర్ అన్నారు.డా.సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని గుర్తు చేస్తూ, ఆయన సేవాగుణం, అంకితభావం, విలువలు, నైపుణ్యతను ఉపాధ్యాయులు అందరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కోరారు.ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని గుర్తు చేశారు. ఎక్కడ ఉన్నా కూడా పాఠశాల, విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యా యులు తాము బోధిస్తున్న పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా కృషి చేయాలని, విద్యార్థులకు సులభమైన రీతిలో పాఠాలు బోధించాలని తెలిపారు.ప్రభుత్వ విద్యా సంస్థలపై విద్యార్థులు, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా బోధించాలని, విద్యార్థులను తీర్చిదిద్దాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.లత జిల్లా విద్యాధికారి కే. రాము, జిల్లా ప్రోగ్రాం అధికారులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, మరియు జిల్లా సమగ్ర శిక్ష కో – ఆర్డినేటర్ అధికారులు, వివిధ సంఘాల ఉపాధ్యాయ నాయకులు, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.